యాదగిరిగుట్టలో లక్ష పుష్పార్చన

లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, జూన్17 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ క్షేత్రానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరుస సెలవులతో పాటు సోమవారం ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఆలయ పరిసరాల్లో ఎక్కడచూసినా భక్తులే దర్శనమిచ్చారు. ధర్మ దర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఏకాదశిని పురస్కరించుకొని ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో దివ్య మనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దారు. అర్చక బృందం, వేద పండితులు స్వామి, అమ్మవార్ల సహస్ర నామ పఠనాలతో వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు నిత్యోత్సవాలను వైభవంగా జరిపారు. తెల్లవారుజామునే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. అనంతరం మొదటి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం వెండి మొక్కు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు కొనసాగాయి. స్వామివారిని సుమారు 40 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఖజానాకు రూ.66,21,151 ఆదాయం సమకూరినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. స్వామివారిని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ స్వామివారిని దర్శించుకున్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన జిల్లా నేతలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, బీఆర్ఎస్‌వీ నాయకుడు పరిదె సంతోష్

భువనగిరి కలెక్టరేట్, జూన్ 17 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను భువనగిరి మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అతికం లక్ష్మీనారాయణగౌడ్ మర్యాద పూర్వకంగా, ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ స్టూడెంట్ తన జన్మదినం సందర్భంగా సోమవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కలిశారు. ఈ సందర్భంగా పూలబొకేలు అందజేశారు.

ఆలేరు రూరల్ : మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు పరిదె సంతోష్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఉన్నారు.

యాదగిరిగుట్టకు చేరిన పాదయాత్ర

యాదగిరిగుట్టకు చేరుకున్న పాదయాత్ర

యాదగిరిగుట్ట, జూన్ 17 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విజయం సందర్భంగా జగదీశ్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో 13న సూర్యాపేటలోని సాయిబాబా ఆలయం వద్ద చేపట్టిన పాదయాత్ర సోమవారం యాదగిరిగుట్టకు చేరింది. యువసేన నాయకులు తిప్పని సుధీర్‌రెడ్డి, హరీశ్, కౌశిక్, స్టాలిన్, సందీప్, జాన్‌రెడ్డి, నారాయణ, శ్రీను, ఉపేందర్, శశి, వేణు కొండపైకి చేరుకుని స్వామివారికి పూజలు చేసి యాత్రను విరమింపజేశారు. పాదయాత్రకు బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీశ్‌యాదవ్, యువజన నాయకులు ఆరె శ్రీధర్, మిట్ట అనిల్‌గౌడ్, వంశీ, జిత్తు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

- సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ

రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 17 : మండలంలోని హన్మాపురం నుంచి అనంతారం, తాజ్‌పూర్ గ్రామాల వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం హన్మాపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ చేపట్టిన నిరసనలో నర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 15 రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బండి శ్రీను, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేశ్, సీపీఎం నాయకులు తోటకూరి నాగరాజు, గణేశ్, కుసుమ మధు, పైళ్ల సత్తిరెడ్డి, ముద్దం చంద్రయ్య, కమ్మ బాలయ్య, శ్రీను, అరెగె సంజీవ, సోమ అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డిని కలిసిన చేనేత నాయకులు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న చేనేత నాయకులు

చౌటుప్పల్, జూన్ 17 : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చేనేత సంఘాల నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చేనేత సహకార సంఘాల్లో కూరుకుపోయిన నిల్వలను తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేసి, బకాయిలను టెస్కో త్వరగా చెల్లించేందుకు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా రుణ మాఫీ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పిల్లలమర్రి శ్రీనివాస్, భారత వాసుదేవ్, గడ్డం జయశంకర్, తడక కిరణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ఈద్గాహ్ వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భువనగిరి కలెక్టరేట్ : బక్రీద్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

రాజాపేట : పాముకుంటలో ఈద్గాహ్ వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ముస్లింల సామూహిక ప్రార్థనలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం ముస్లింలు బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పండుగ నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాహ్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఆలేరులో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని ముస్లింలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు అలయ్ బలయ్ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 17

తుర్కపల్లి : బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

రామన్నపేట(వలిగొండ) : వలిగొండలోని ఈద్గాహ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భూదాన్‌పోచంపల్లి : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

చౌటుప్పల్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గుండాల : అనంతారంలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

మోత్కూరు : ఈద్గాహ్ వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రామన్నపేట : బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

ఎల్లయ్యకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ నివాళి

ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు, జూన్ 17 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గూడెపు పరమేశ్ తండ్రి గూడెపు ఎల్లయ్య(80)అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25 వేలు అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

రాజాపేట, జూన్ 17 : మండలంలోని బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 బ్యాచ్ విద్యార్థులు సోమవారం గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, వెంకన్న, సంజీవులు, ఉషారాణి, సుఖన్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 16 ఏండ్ల తర్వాత కలుసుకున్న వీరంతా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య, మనోజ్‌కుమార్, నాగేందర్, బదహరన్‌రెడ్డి, సంధ్యారాణి, విజయలక్ష్మి, కిష్టయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

రెండు బైక్‌లు ఢీ.. ఒకరు మృతి

సంపత్(ఫైల్)

రాజాపేట, జూన్ 17 : రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని రఘునాథపురంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుందేళ్ల గణేశ్ పెద్ద కుమారుడు సంపత్(25)బైక్‌పై రఘునాథపురం వెళ్తున్న క్రమంలో పొట్టిమర్రి సమీపంలో ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. దాంతో సంపత్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం భువనగిరి దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

యాదగిరిగుట్ట, జూన్17 : దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తరగతులను ప్రారంభిస్తారని తెలిపారు. 20వరకు తరగతులు కొనసాగుతాయని, మొదటి రోజు దళితుల అణచివేత-సంఘపరివార్, మూఢ నమ్మకాలు- శాస్త్రీయ దృక్పథం అనే అంశాలపై సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జీడి సారయ్య పాల్గొని అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

పోచంపల్లి బ్యాంక్ అభివృద్ధికి కృషి

- బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి వెంకటబాలసుబ్రహ్మణ్యం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 17 : పోచంపల్లి అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని, తన ప్యానల్ అభ్యర్థులందరినీ గెలిపించాలని చైర్మన్ అభ్యర్థి కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం కోరారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలో తన ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లకు చూపిస్తూ ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్యానల్ అభ్యర్థులు ఏలె సుధాకర్, కుడికాల బలరాం, చిక్క కృష్ణ, పిల్లలమర్రి నరేందర్, రాపోలు జ్ఞానేశ్వర్, గుండు కావ్య, మధు, పోవనం శ్రీనివాస్, ఏలె హరిశంకర్, కొంగరి వెంకటేశ్, భారత రాజేంద్ర ప్రసాద్, రాపోలు వేణు, విడం జయప్రకాశ్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పూజలు


దుర్గమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్, జూన్ 17 : ఆలేరు పట్టణంలోని దుర్గామాత ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వాహకులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి హైస్కూల్ ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

భూదాన్‌పోచంపల్లిలో భారీ వర్షం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 17 : భూదాన్ పోచంపల్లి పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు ఈదురుగాలులు వీచాయి. వర్షంతో ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. దాంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది.

ఆర్థిక సాయం

బీబీనగర్ : ప్రవీణ్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న స్నేహితులు

బీబీనగర్, జూన్ 11 : మండలంలోని రంగాపురానికి చెందిన కావలి నర్సింహ కుమారుడు కావలి ప్రవీణ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని ప్రవీణ్‌తో కలిసి 2011-2012లో ఎస్ఎస్‌సీ చదివిన స్నేహితులు కలిసి ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కుశంగుల మురళి, టి.రాజు, జహంగీర్, మనోజ్, రాజేశ్, ఉదయ్, రమేశ్, శివశంకర్, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లికి చెందిన రాసమల్ల అంజమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన కడారి రాములు మృతి చెందగా 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో 10 రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన వనం సుగుణ గుండెపోటుతో మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి సోమవారం శివాజీనగర్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, మురళీకృష్ణ, ప్రసాద్,శ్రీనివాస్, లక్ష్మణ్, హరిబాబు, మత్స్యగిరి, వినయ్ పాల్గొన్నారు.